ప్రజలు వేసే మార్కులే..
నా మెజార్టీ



తంబళ్లపల్లె అభివృద్ధే ఆశయంగా పనిచేసుకొంటూ వెళ్తున్నా. ఈ ఐదేళ్లలో జరిగిన అభివృద్ధికి, పరిష్కరించిన సమస్యలు, ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండి, నేను చేసిన ప్రజాసేవకు ఈ ఎన్నికల్లో విజ్ఞులైన తంబళ్లపల్లె ప్రజలు వేసే మార్కులే నా మెజార్టీగా భావిస్తున్నా. టీడీపీ అభ్యర్థి ఎంపిక, కుల రాజకీయాలు తెరపైకి తేవడంతోనే ఆ పార్టీకి ఓటమి ఖరారైపోయింది. నాపై ఆదరణకు అభివృద్ధే కొలమానంగా భావిస్తున్నానని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి అన్నారు. వచ్చే ఐదేళ్లలో అభివృద్ధి కొనసాగిస్తానన్న ఆయనతో సాక్షి ఇంటర్వ్యూ. - బి.కొత్తకోట

? : ఎమ్మెల్యేగా ఐదేళ్లు ఎలా సాగింది ?

■ బాధ్యతగా సాగింది. ఉమ్మడి చిత్తూరుజిల్లాలోనే అత్యధిక మెజార్టీ ఇచ్చిన తంబళ్లపల్లె ప్రజల రుణం ఏమిచ్చినా తీర్చుకోలేం. అందుకనే అభివృద్ధి, సంక్షేమం ద్వారా గుర్తింపు ఇవ్వాలని, ఐదేళ్లు కష్టపడి పనిచేశా. అభివృద్ధికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారం మరువలేని. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం అమలుచేసిన కార్యక్రమాలు, పథకాలు కాకుండా ప్రత్యేకంగా రూ.వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టి కొన్ని పూర్తి చేశాం. కొన్ని సాగుతున్నాయి. మరికొన్ని పనులు ప్రారంభం కావాల్సి వుంది. ఐదేళ్లలో అభివృద్ధిలో తంబళ్లపల్లె ముఖచిత్రాన్నే మార్చేశాం.

? : ప్రధాన అభివృద్ధి పనులేంటి ?

■ ఇంటింటికి తాగునీటిని అందించే వాటర్‌గ్రిడ్ పథకం. క్షేత్రస్థాయిలో పనులు మొదలయ్యాయి. నియోజకవర్గంలో రూ.500 కోట్లకు పైగా ఖర్చుచేస్తారు. కొత్తగా నీటి ట్యాంకులు, పైప్‌లైన్లు, నీటి నిల్వ స్టోరేజీలను నిర్మించాక మంచినీటిని ఉచితంగా సరఫరా చేస్తారు. రైతాంగానికి సాగునీరు అందించే హంద్రీనీవా పుంగనూరు ఉపకాలువ విస్తరణ పనులకు రూ.1,100 కోట్లతో కాంట్రాక్టర్‌తో ఒప్పందం జరిగింది. సర్వే పనులు పూర్తయ్యాక పనులు మొదలవుతాయి. ఈ కాలువ ద్వారా 13 టీఎంసీల కృష్ణా జలాలు జిల్లాకు తరలిస్తే అందులో 3 టీఎంసీలు ముదివేడుకు, చెరువులకు మళ్లించి ఆయకట్టు సాగులోకి తీసుకురావడం జరుగుతుంది. హంద్రీనీవా-గాలేరునగరి ప్రాజెక్టుల అనుసంధాన పనులు రూ.4,300 కోట్లతో సాగుతున్నాయి.

? : ముదివేడు రిజర్వాయర్ పరిస్థితి ?

■ తంబళ్లపల్లె రైతాంగానికి ముదివేడు రిజర్వాయర్ వరప్రదాయిని అవుతుంది. రూ.750 కోట్లతో 2 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో నిర్మాణం చేపట్టాం. ఇంతపెద్ద ప్రాజెక్టు తీసుకొచ్చే సత్తా టీడీపీకి లేదు. ఈ పనులు పూర్తయితే టీడీపీ ఉనికి కూడా ఉండదని అనుమతులు లేవని తప్పుడు పత్రాలతో కోర్టులో కేసు వేయించి పనులు ఆపివేయించారు. ఈ పాపం మూటగట్టుకున్న టీడీపీని చిత్తుగా ఓడించాలి. నీటి విలువ, రైతు కష్టం విలువ తెలియని టీడీపీ నేతలు అభివృద్ధికి అవరోధకులుగా మారారు. ఎన్నికల తర్వాత ఈ కేసులను గెలిచి పనులు మొదలయ్యేలా కృషి చేస్తా.

? : తొలి రికార్డు మళ్లీ సృష్టిస్తారా ?

■ తొలిసారి 2019లో ఎమ్మెల్యేగా పోటీచేస్తే తంబళ్లపల్లె ప్రజలు గుండెల్లో పెట్టుకుని 46,938 ఓట్ల మెజార్టీ ఇచ్చారు. ఈ ఐదేళ్లలో గ్రామాల్లో, ఇంటి ముంగిట జరిగిన అభివృద్ధి కళ్లారా చూస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి చేరాయి. ప్రతిగడపా ఒకటికి నాలుగుసార్లు తొక్కాను. సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారించాను. మళ్లీ మెజార్టీ ఎంతిస్తారో ప్రజల నిర్ణయం. ప్రజలు వేసే మార్కులే నా మెజార్టీగా భావిస్తున్నా.

? : టీడీపీ కుల రాజకీయాలపై ఏమంటారు?

■ తంబళ్లపల్లె రాజకీయాల్లో పార్టీల తరపున అభ్యర్థులు పోటీ చేసి గెలవడమో, ఓడటమో జరిగేది. ఫస్ట్ టైం..ఇక్కడ కుల రాజకీయాల ప్రస్తావన తీసుకొచ్చారు. కులంపేరు చెప్పి టికెట్ ఆశించే పరిస్థితి తీసుకొచ్చారు. ఇది క్షేమకరమైన పోటీ కాదు. అభ్యర్థులుగా మనమేంటో నిరూపించుకుని ఓట్లడగాలి. చేతనైంది చేసి చూపించి ప్రజల్లోకి వెళ్లాలి అంతేకాని కుల రాజకీయాలు చేయడం ప్రమాదకరం.

? : చంద్రబాబు హామీలను జనం నమ్ముతారా

■ సూపర్‌సిక్స్..మెనిఫేస్టో..ఇలా ఎన్ని పేర్లతో ఎన్ని హామీలు ఇచ్చినా చంద్రబాబుకు ఓటమి తప్పదు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలేమయ్యాయి. అవే అమలు చేయనప్పుడు కొత్త హామీలు, కొత్త మెనిఫేస్టో అంతా బూటకం. ఇలాంటి హామీలు తంబళ్లపల్లెలో పనిచేయవు.

? : మల్లయ్యకొండపై టీడీపీ ఆరోపణపై ఏమంటారు

■ ఆలయాలను అభివృద్ధి చేసిన చరిత్ర మా కుటుంబానిది. గతంలో పనిచేసిన ఎమ్మెల్యేలకు మల్లయ్యకొండ అభివృద్ధి ఎందుకు గుర్తుకురాలేదు. కొండపై రూ.6.17 కోట్లతో తారురోడ్డువేసి, నీటి సౌకర్యం కల్పించి, రూ.3.15 కోట్లతో ఆలయ జీర్ణోద్ధరణ పనులు చేశాం. ఇంకా పర్యాటక కేంద్రంగా అభివృద్ధికి ప్రతిపాదన చేశాం. టీడీపీ నేతలు ఉనికి కోల్పోతామని తప్పుడు ఆరోపణలు చేశారు.

ఐదేళ్లలో 30 ఏళ్ల అభివృద్ధి అంటున్నారు..

అవును నిజమే. రోడ్ల అభివృద్ధి వివరాలు మాత్రమే చెబుతాను. నియోజకవర్గంలో 820 కిలోమీటర్ల రోడ్లు ఉన్నాయి. 1952 నుంచి 2018 వరకు 200 కిలోమీటర్ల తారురోడ్లను నిర్మించారు. 2019 నుంచి 2023 వరకు 366 పనుల కింద 500 కిలోమీటర్ల తారు రోడ్లు మంజూరవగా 400 కిలోమీటర్లు కొత్త తారురోడ్లు, 100 కిలోమీటర్లు పాత రోడ్లపై కొత్తగా తారురోడ్లు వేయించాం. రోడ్లకు రూ.380 కోట్లు మంజూరవగా 320 కిలోమీటర్ల రోడ్లు నిర్మాణాలు పూర్తి చేయగా, మిగిలిన పనులు జరుగుతున్నాయి. ఇంత అభివృద్ధి జరగాలంటే ఎన్ని దశాబ్దాలు పడుతుందో ఊహించుకోండి.

అవకాశం ఇవ్వండి..
అభివృద్ధి చేసి చూపిస్తా

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్ అహ్మద్
- జగనన్న ఐదేళ్ల పాలనలో మదనపల్లెలో గణనీయమైన అభివృద్ధి
- ముస్లింల సంక్షేమం వైఎస్సార్ సీపీతోనే సాధ్యం
- టీడీపీ బూటకపు హామీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు
- ప్రజలకు మేలుచేసిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డే నా బలం
- వైఎస్సార్ సీపీకి పేద ప్రజలే స్టార్ క్యాంపెయినర్లు



మదనపల్లె : మృదుస్వభావి. వివాదరహితుడు.... అందరినీ కలుపుకుని పోయే మనస్తత్వం. ఉన్నత విద్యావంతుడు. ఇలా చెప్పుకుంటూ పోతే ఆయన వ్యక్తిత్వంలోని మంచి లక్షణాల లిస్టు చాంతాడవుతుంది. ఆయన మరెవరో కాదు. వైఎస్సార్ సీపీ తరపున మదనపల్లె అభ్యర్థిగా బరిలో ఉన్న నిసార్ అహ్మద్. తండ్రి నాయకత్వ లక్షణాలను పుణికి పుచ్చుకుని, ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి, రాజకీయ అరంగేట్రం చేసి ప్రజాసేవే తన జీవిత పరమార్థంగా ముందుకు సాగుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా, ప్రజల కష్టాలను చాలా దగ్గర నుంచి చూసిన ఆయన వాటిని ఎలా పరిష్కరించాలో స్పష్టమైన విజన్‌తో ఉన్నారు. జగనన్న ఐదేళ్ల పాలనలో మదనపల్లె నియోజకవర్గం ప్రగతిపథంలో పయనించిందని, తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఒక అవకాశం కల్పిస్తే... మరింత మెరుగైన అభివృద్ధి, సంక్షేమం అందిస్తానంటున్న నిసార్‌అహ్మద్‌తో సాక్షి ప్రత్యేక ఇంటర్వ్యూ.

కుటుంబ నేపథ్యం

మాది ముస్లిం సంప్రదాయక కుటుంబం. నాన్న హాజీ ప్యారేజాన్ రైతు. జామియా మసీదు పెద్దగా పనిచేశారు. నాకు ఇద్దరు కొడుకులు. ఇద్దరు కూతుళ్లు. నలుగురు మెడిసిన్ పూర్తిచేసి, వైద్యులుగా స్థిరపడ్డారు. మా నాన్న రైతు అయినప్పటికీ..చదువు విలువ తెలిసిన వ్యక్తిగా మా అన్నను, నన్ను, అక్కచెల్లెళ్లు అందరినీ చదివించడంతో ఈరోజు మా కుటుంబం విద్యావంతుల కుటుంబంగా మారింది. నేను పంచాయతీరాజ్‌శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు నియోజకవర్గాల్లో విధులు నిర్వహించాను.

రాజకీయ అవకాశం

నాన్న హాజీ ప్యారేజాన్ మసీదు పెద్దగా ఉండటమే కాకుండా, వైఎస్.రాజారెడ్డికి అనుచరుడిగా గుర్తింపు పొందారు. ఆయన కానీ, మహానేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి కానీ, ఎప్పుడు మదనపల్లెకు వచ్చినా, తప్పనిసరిగా మా ఆతిథ్యం స్వీకరించి వెళ్లేవారు. అలాగే మంత్రి పెద్దిరెడ్డి కుటుంబంతోనూ నాన్నగారికి మంచి సంబంధాలున్నాయి. దాదాపు 40 ఏళ్లుగా నాన్న కాంగ్రెస్‌పార్టీ అభిమానిగా పరోక్షరాజకీయాల్లో ఉన్నారు. వాస్తవానికి 1999లోనే కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థిగా అవకాశం వచ్చినప్పటికీ..నాన్న అంగీకరించకపోవడంతో కుదరలేదు. తర్వాత 2009, 2014, 2019లో తుది జాబితా వరకు పేరు వచ్చి అవకాశం దక్కలేదు. 2024లో జగనన్న ఆశీర్వాదంతో, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి సహకారంతో పార్టీ అభ్యర్థిత్వం దక్కింది.

ప్రజాసేవ చేసేందుకు

ఎదుటి వ్యక్తికి గౌరవం ఇవ్వాలనేది నా తండ్రి నాకు నేర్పిన సంస్కారం. ప్రతి మనిషి గుండెల్లో దేవుడున్నాడని, వారి హృదయాలను గాయపరచకూడదని తరచూ చెప్పడమే కాకుండా... పదిమందికీ సేవ చేసేందుకు ముందుండాలనేవారు. విలువలతో జీవించాలనేది నా తండ్రి నేర్పిన జీవిత సత్యం. అందుకే ప్రజాసేవ చేయాలని నిర్ణయించుకుని, ఉద్యోగానికి స్వచ్ఛంద పదవీవిరమణ చేశాను. సొంత ఊరిని అభివృద్ధి చేయాలన్న ఆలోచన రాజకీయాల్లోకి వచ్చేలా చేసింది.

బలాబలాలు..

మదనపల్లె నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ప్రజాదరణలో బలమైన పార్టీ. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచీ ఇక్కడి ప్రజలు వరుసగా పట్టం కడుతూ వస్తూనే ఉన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికీ కుల,మత,పార్టీలకు అతీతంగా, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందడం, గణనీయమైన అభివృద్ధి జరగడంతో ప్రజలంతా వైఎస్సార్ సీపీ పాలనపై సంతృప్తిగా ఉన్నారు.

ఎన్నికల బరిలో ఇద్దరు మైనారిటీలు

మదనపల్లె నియోజకవర్గానికి తొలిసారిగా ప్రధాన పార్టీల నుంచి ఇద్దరు మైనారిటీ అభ్యర్థులు పోటీచేస్తున్నాం. టీడీపీ అభ్యర్థి గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అవినీతి, అరాచకాలు ప్రజలందరికీ తెలుసు. ప్రశాంతంగా ఉన్న మదనపల్లెలో భయానక వాతావరణాన్ని సృష్టించి, పరిస్థితులను తనకు అనుకూలంగా మార్చుకోవడం ఆయన నైజం. రెండుసార్లు వారి కుటుంబం నుంచి వచ్చిన నాయకులను, వారి పాలనను ప్రజలు ప్రత్యక్షంగా చూశారు. విద్యావంతుడైన నాకు ఒకసారి అవకాశం కల్పించాలని ప్రజలను కోరుతున్నాను.

చంద్రబాబువి ఊసరవెల్లి మాటలు

టీడీపీ అధినేత చంద్రబాబు తన స్వార్థ రాజకీయాల్లో భాగంగా, ఎలాగైనా అధికారంలోకి వచ్చేయాలన్న దురాశతో, ఊసరవెల్లిని మించిపోయి జిల్లా కేంద్రంపై ఒకోచోట ఒకోలా ప్రకటన చేస్తున్నారు. మదనపల్లెలో జిల్లా చేస్తామని, రాయచోటిలో జిల్లాను కొనసాగిస్తామని, రాజంపేటలో జిల్లా ఉండాలని మూడు నాల్కల ధోరణితో చెప్పడం..ప్రజలు గుర్తించారు. ఆయన మాటపై నిలబడే వ్యక్తి కాదని తెలుసుకున్నారు.

సంక్షేమం అందాలంటే సీఎంగా జగనే రావాలి





సొసైటీకాలనీలో ఇంటింటి ప్రచారం, బైక్‌ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి

– వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్

మదనపల్లె : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకునేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజైన శనివారం పట్టణంలోని 26, 11, 12, 10, 14 వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, వైస్‌చైర్మన్ జింకాచలపతి, కౌన్సిలర్‌లు సుగుణ, షేక్‌షబానా ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికీ వారితో కలిసి వెళ్లిన ఆయన... జగనన్న ఐదేళ్ల పాలనలో ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఐదేళ్లు అమలైన సంక్షేమం, అభివృద్ధి మరో ఐదేళ్లు కొనసాగాలంటే జగన్ సీఎం కావాలనే ఉద్దేశం ప్రజల్లో బలంగా కనిపిస్తోందన్నారు. 2019లో ఇచ్చిన మేనిఫెస్టోని 99 శాతం అమలు చేసి, వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల మనసు గెలిచారని, తాజాగా ప్రకటించిన మేనిఫెస్టోలో అదే సంక్షేమాన్ని మరింత మెరుగ్గా అందించేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. 2014లో ఇచ్చిన 600 హామీల మేనిఫెస్టోలో చంద్రబాబు ఒక్కటి కూడా అమలుచేయలేదని, ఏపీ ప్రజలంతా నిన్ను నమ్మం బాబూ అంటూ ఎద్దేవా చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి మాట్లాడుతూ.. చెప్పాడంటే చేస్తాడంతే అనే విధంగా ప్రజల్లో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నమ్మకాన్ని పెంచుకున్నారన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు వరపన కిరణ్‌కుమార్, బాలగంగాధరరెడ్డి, డాక్టర్.అనిల్‌కుమార్‌రెడ్డి, నరిబాబాయ్, మయూరిరఘునాథరెడ్డి, ఎస్.మస్తాన్‌ఖాన్, సిలార్‌ఖాన్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్.ఏ.వి.సుబ్బారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ మునిశేఖర్, కౌన్సిలర్ ప్రసాద్‌బాబు, పద్మప్రియ, ఎంబీఎస్.ఫకీర్, శ్యామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మరోమారు జగన్‌ను ఆశీర్వదించండి

మదనపల్లె : ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డిని మరోమారు ఆశీర్వదించాలని ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ నాయకులు దేశాయ్‌జయదేవ్‌రెడ్డి, యువనాయకులు హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు పట్టణంలోని ఆర్టీసీబస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద బైక్‌ర్యాలీకి ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రజలంతా గడప దాటకుండా అన్ని పథకాలు అందుకుంటున్నామని అంటున్నారన్నారు. కులమతాలు, పార్టీలు చూడకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందించిన వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎంపీగా మిథున్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థిగా నిసార్‌అహ్మద్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆనందపార్థసారథి, వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, సురేంద్ర, దండాలరవిచంద్రారెడ్డి, సోషల్‌మీడియా కన్వీనర్ కిషోర్‌రెడ్డి, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ ఎస్.ఏ.కరీముల్లా, కోటూరిఈశ్వర్, బావాజాన్, వెంకటరమణ, ఆర్‌బీకే శివారెడ్డి, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి గెలిపించండి

మదనపల్లె : మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎంపీ అభ్యర్థి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిసార్‌అహ్మద్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి కోరారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కురవంక పంచాయతీలో వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, అభిమానులను వెంటపెట్టుకుని భారీస్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు వైఎస్సార్ సీపీ నాయకులకు మంగళహారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇమ్రాన్, పునీత్, నవీన్, కురవంక కుమార్, కైఫ్ మోహన్, వాటర్‌కుమార్, సాయి, వేమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ బైక్ ర్యాలీలు

రామసముద్రం: ఎన్నికల ప్రచారం చివరి రోజైన శనివారం రామసముద్రం మండలంలో పెద్దఎత్తున వైఎస్సార్‌సీపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. రామసముద్రం మండల కేంద్రంలో మాజీ కన్వీనర్ భాస్కర్‌గౌడు, దర్శన్‌రెడ్డి, ఎంపీటీసీ మస్తాన్, ఉప సర్పంచ్ మస్తాన్, గెవన్న, ఆర్.నడింపల్లెలో జెడ్పీటీసీ రామచంద్రారెడ్డి, సర్పంచ్ ఆదినారాయణ, ప్రకాష్, ఎంపీటీసీ రెడ్డిశేఖర్ యాదవ్, నరసాపురంలో మునిరెడ్డి, చెంగప్ప, తిమయ్య, రమణ, వెంకట్రమణ, మూగవాడిలో సింగిల్‌విండో అధ్యక్షుడు కేశవరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, గోపినాథ్‌రెడ్డి, తిమ్మారెడ్డి, సుజ్ఞానమూర్తి, మునవర్‌బాషా, నాగరాజ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ చేశారు. కెసి.పల్లెలో వైస్‌ఎంపీపీ రమణారెడ్డి, సర్పంచ్ శ్రీనివాసులురెడ్డి, సిఆర్.ఈశ్వర్‌రెడ్డి, మంత్రి శేఖర, మినికిలో సుబ్బారెడ్డి, నాగరాజ, మాలనత్తంలో జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు కృష్ణారెడ్డి, నారిగానిపల్లెలో సర్పంచ్ నవితా, నరసింహులు, కాప్పల్లెలో తిప్పారాజు, ఎంపీటీసీ విశ్వనాథ్‌రెడ్డి, చొక్కాండ్లపల్లెలో గెవన్న, బాలాజి, ఈశ్వర్‌రెడ్డి, నంద, రాగిమాకులపల్లెలో సుబోస్, చెంగారెడ్డి, ఎలవానెల్లూరులో సర్పంచ్ ఉదయ్‌శంకర్‌రెడ్డి, కత్తివాలెప్ప, ఈశ్వర, కేశవ, నాగరాజ, ఎలకపల్లెలో సర్పంచ్ చరణ్, విజయకుమార్ యాదవ్, చెంబకూరులో సచివాలయ కన్వీనర్ శ్రీనివాసులు, విజయకుమార్‌రాజు, కోఆప్షన్ షంషీర్, బషీర్, ఆర్‌బికె కిట్టు, కురిజలలో దొడ్డిపల్లి ఆనంద, రెడ్డెప్ప, పెద్దకురప్పల్లెలో సర్పంచ్ రెడ్డెప్ప నాయుడు, ఉప సర్పంచ్ దొరబాబు ప్రచారం చేశారు.

ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలి

తంబళ్లపల్లె: పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం ఫ్యాను గుర్తుకు ఓట్లువేసి వైఎస్సార్‌సీపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ మహిళా విభాగం కార్యదర్శి, సర్పంచు కె.జ్యోతి కోరారు. శనివారం మర్రిమాకులపల్లె పంచాయతీలో ఇంటింటికీ వెళ్లి ఫ్యాను గుర్తుకుఓట్లు వేయాలని కోరారు.



రామసముద్రంలో ర్యాలీ



మదనపల్లె మండలం కురవంక పంచాయతీలో..



తంబళ్లపల్లె: ఫ్యాను గుర్తుపై ఓట్లు వేయాలని కోరుతున్న జ్యోతి

వైఎస్సార్‌సీపీకే వాల్మీకుల మద్దతు



మాట్లాడుతున్న పూల హరి

మదనపల్లె సిటీ: వాల్మీకులు (బోయ)లకు అండగా నిలిచిన వైఎస్సార్‌సీపీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఏపీ వాల్మీకి యువత రాష్ట్ర అధ్యక్షుడు పూల హరి తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వాల్మీకులను ఎస్టీ వర్గీకరణ కోసం త్రి సభ్య కమిటీ వేశారన్నారు. ఈసారి సీఎం అయిన వెంటనే వాల్మీకులను ఎస్టీలుగా చేస్తారనే నమ్మకం ఉందన్నారు. వాల్మీకులు సోమవారం జరిగే సార్వత్రిక ఎన్నికల్లో రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డికి, మదనపల్లె ఎమ్మెల్యేకు ఎస్.నిస్సార్‌అహ్మద్‌లకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. సమావేశంలో వాల్మీకి యువజన సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పురుషోత్తం, నాయకులు జయచంద్ర, పొదల ప్రదీప్ పాల్గొన్నారు.

మెజారిటీలో రికార్డు బద్దలు కొట్టాలి

బి.కొత్తకోట: ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ మెజార్టీలో రికార్డు బద్దలు కొట్టాలని ఆ పార్టీ తంబళ్లపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ రెడ్డి పిలుపునిచ్చారు శనివారం బి.కొత్తకోటలో ఆయన భారీ ర్యాలీ నిర్వహించారు. పోలీస్ స్టేషన్ నుంచి దిగువ బస్టాండ్, మెయిన్ రోడ్, జ్యోతి చౌక్ మీదుగా బీసీ కాలనీ వరకు ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీకి పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షులు పాగొండ ఖలీల్, మండల కన్వీనర్ ప్రదీప్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ ఏవి.గౌరీశంకర్ రెడ్డి, మాజీ చైర్మన్ గట్టు సురేష్ రెడ్డి, ఏపీటీడీసీ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, ఐటీ వింగ్ రాష్ట్ర కార్యదర్శి శివారెడ్డి, మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మాలిక్, వైస్ ఎంపీపీ ఖాదర్ వలీ, జేసిఎస్ కన్వీనర్ రెడ్డి హరి, షేక్ జాబీర్, బలరాంరెడ్డి, అయూబ్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరోసారి గెలిపించుకుందాం

ములకలచెరువు: ప్రజలకు మంచి చేసిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకుందామని వేపూరికోట సర్పంచు సునీత పిలుపునిచ్చారు. శనివారం వేపూరికోట పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి వైఎస్సార్‌సీపీ ఫ్యాను గుర్తుపై తమ రెండు ఓట్లను రాజంపేట ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

చంద్రబాబుది మోసపూరిత మేనిఫెస్టో

– రోడ్‌షోలో పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



ములకలచెరువులో బైక్ ర్యాలీ



అంగళ్లులో అభివాదం చేస్తున్న ద్వారకనాథరెడ్డి



తంబళ్లపల్లెలో..



బి.కొత్తకోటలో వైఎస్సార్ సీపీ భారీ ర్యాలీ



ములకలచెరువులో రోడ్‌షో

ములకలచెరువు: టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టో మోసపూరితమని, ప్రజలు నమ్మొద్దని తంబళ్లపల్లె వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన ములకలచెరువు మండల కేంద్రంలో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోసపూరిత హామీలు ప్రకటించడంలో చంద్రబాబు దిట్ట అన్నారు. 2014 ఎన్నికల్లో 100 పేజీల మేనిఫెస్టోలో 600 అబద్ధపు హామీలిచ్చి ఏ ఒక్కటీ అమలు చేయలేదన్నారు. కుల మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్‌సీదే అన్నారు. ఎంపీ అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యేగా తనను ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ సాయిలీలా, మండల కన్వీనర్ మాధవరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు మోహన్‌రెడ్డి, సర్పంచులు రహమత్‌బీ, రాంబాబునాయుడు, విష్ణువర్ధన్, జయచంద్ర, మహబూబ్‌బాషా, ఎంపీటీసీలు వెంకట్రామిరెడ్డి, రేష్మా, ఆయిషా, క్రిష్ణప్ప, మహేశ్వరి, నాయకులు విశ్వనాథ్, సదాశివప్ప, రవిశేఖర్‌రెడ్డి, చాంద్‌బాషా, రఫీ, రామనాథం, రెడ్డెప్పరెడ్డి, రెడ్డెం క్రిష్టారెడ్డి, జయరామ్‌రెడ్డి ఉన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

తంబళ్లపల్లె: రాష్ట్రంలో సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలి. చంద్రబాబును నమ్మి మోసపోకూడదని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ప్రజలకు సూచించారు. శనివారం సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా ప్రచార కార్యక్రమం ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రవిశంకర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్‌రెడ్డి, కరీమ్, మైనుద్దీన్, శివారెడ్డి, కిషోర్‌రెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కురబలకోట: తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి భారీ ర్యాలీతో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీని గెలిపించాలని పార్టీ శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ముదివేడు, కడప క్రాస్, అంగళ్లు, దొమ్మన్నబావి, కంటేవారిపల్లె ద్వారా రోడ్‌షో భారీగా సాగింది.

పెద్దతిప్పసముద్రం: పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి శనివారం చేపట్టిన ర్యాలీ విజయవంతమైంది. మండలంలోని టి. సదుం క్రాస్ నుంచి పెద్దతిప్పసముద్రం, మద్దయ్యగారిపల్లి, పులికల్లు మీదుగా చేపట్టిన సాగిన ఈ యాత్రకు విశేష స్పందన లభించింది.

ఈవీఎంల పంపిణీకి సర్వం సిద్ధం

కురబలకోట: నియోజక వర్గంలో పోలింగ్ ప్రక్రియకు ఏర్పాట్లు సిద్ధం చేసినట్లు ఎన్నికల అధికారి ఎస్. రాఘవేంద్ర తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ అంగళ్లులోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం ఉదయం నుంచి ఈవీఎంలతో పాటు ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియ ప్రారంభిస్తామన్నారు. ఇందుకు 36 కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు.